సాక్షి e-paper

Print Email Clip Article Image View

Rate This Article

# పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

రేపల్లె, న్యూస్‌లైన్: ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి సాధిస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రిటైర్డ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ తుంగల వెంకటేశ్వరరావు తెలిపారు. స్థానిక మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీగుత్తికొండ లక్ష్మీనారాయణ కల్యాణ మండపంలో రోబో పనితీరు-వాటి అవశ్యకతలపై చిన్నారులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమానికి ఎంసీఏ కార్యదర్శి వేజళ్ళ ప్రకాశరావు అధ్యక్షత వహించారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాబోవు రోజుల్లో రోబోల అవసరం మానవాళికి ఉందన్నారు. సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులు మరింత అవగాహన చేసుకుని ఆదిశగా ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా రోబో ప్రతినిధులు అఖిలేష్‌నాథ్,



**మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు, వేదికపై హనుమంతరావు తదితరులు**

జితేందర్‌బాబు, రత్నాకర్‌లు రోబోల పనితీరుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంసీఏ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.